క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఆత్మకూర్ (ఎస్) : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను మండల పోలీసులు మండల పరిధిలోని గొస్‌తండా వద్ద మంగళవారం పట్టుకున్నారు. గొస్‌తండా వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ట్రాక్టర్‌తో పాటు డ్రైవర్ బానోతు సుందర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

21న గాయకుల ఎంపిక



మాట్లాడుతున్న గాయకుడు శ్రీకాంత్

తిరుమలగిరి : ప్రముఖ గాయకుడు వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేండ్ల నా ఊరు గేయ కావ్యం కోసం ఈ నెల 21వ తేదీన గాయకుల ఎంపిక ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 21న నకిరేకల్‌లో ఈ ఎంపిక కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట గంట భిక్షపతి, గడ్డం ఉదయ్, శంకర్, ఉపేందర్, మంజుల, నాగలక్ష్మి ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి

అర్వపల్లి : మండల పరిధిలోని కోమ్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాచకొండ యాదగిరి తండ్రి వీరయ్య అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. మృతుడికి జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మందడి పూర్ణచంద్రారెడ్డి, రాచకొండ వీరభద్రం, మాదం వీరారెడ్డి, మల్లారెడ్డి, శిగ వీరస్వామి, సూరారపు సైదులు ఉన్నారు.

మిర్యాల వాసికి డాక్టరేట్



నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కొమ్ము నగేష్ డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి, డాక్టర్ తితేష్ సింగ్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. డాక్టరేట్ పొందడంతో గ్రామస్తులు అభినందించారు.

గణపతి ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

తిరుమలగిరి : మండల కేంద్రంలోని శ్రీ మహాగణపతి ఆలయంలో సంకట హర చతుర్థి సందర్భంగా మంగళవారం భవానీ దేవీ అమ్మవారికి భక్తులు కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు కిరణ్‌శర్మ, అశోక్, గంగాధర్, వెంకటేశ్వర్లు, వెంకన్న, రమ పాల్గొన్నారు.

అఖండ దీపారాధన

అర్వపల్లి : మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామంలో జంగాల బోడుపై ఉన్న భవాని సమేత జంగమేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నిత్య అఖండ దీపారాధనను వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్తీకమాసం మొదలైనప్పటి నుంచి నిత్యం ధ్వజ స్తంభంపై దీపం వెలిగిస్తూ పూజలు చేస్తున్నారు. మంగళవారం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకుడు మోత్కూరి రాజుశర్మ, భక్తులు రాగి అనిల్, బోగోజు శ్రావణ్, కొప్పోజు వెంకన్న, కొత్త సంతోష్‌రెడ్డి, బానోతు హుస్సేన్ పాల్గొన్నారు.

రికార్డులు సరిగా లేవని ఎంపీడీఓకు ఫిర్యాదు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీకి సంబంధించి కొంతకాలంగా పంచాయతీ కార్యదర్శులు రివిజన్ రికార్డులు సక్రమంగా రాయడంలేదని మంగళవారం పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త మచ్చ నర్సయ్య ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. ప్రతి ఏటా రివిజన్ రికార్డులలో పేర్లు నమోదు చేయాల్సి ఉండగా చేయడంలేదని చెప్పారు. ఈ రికార్డులు సరిగా లేక ఇంటింటి కుటుంబ సర్వేకు ఆటంకాలు ఎదురవుతున్నాయని చెప్పారు. వెంటనే రివిజన్ రికార్డులను సరిచేయించాలని కోరారు.

వరి కొయ్యలకు నిప్పు పెట్టొద్దు

కోదాడరూరల్ : రైతులు వరి కొయ్యలకు, గడ్డికి నిప్పుపెట్టడం ద్వారా భూమి సారాన్ని కోల్పోతుందని మండల వ్యవసాయాధికారిణి పాలెం రజిని అన్నారు. మంగళవారం మండలంలోని కూచిపూడితోపాటు పలు గ్రామాల్లో ఆమె పర్యటించారు. వరికొయ్యలకు నిప్పు పెడితే జరిగే నష్టంపై రైతులకు అవగాహన కల్పించారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లి వరికొయ్యలను భూమిలోనే కలియదున్నడంతో సేంద్రియ ఎరువుగా మారి పంటకు మేలు చేస్తుందన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏఓ రజిని

మలుపులు.. ముళ్ల కంపలు



పాండ్యానాయక్ - చివ్వెంల రహదారిలో ఉన్న మూలమలుపు



దురాజ్‌పల్లి - ఖాసీంపేట రహదారిలో పెరిగిన కంపచెట్లు

- ప్రమాదకరంగా గ్రామీణ రహదారులు
- మూల మలుపుల వద్ద కానరాని సూచిక బోర్డులు
- రోడ్లను కమ్మేస్తున్న కంపచెట్లు

చివ్వెంల : చివ్వెంల మండలంలో పలు గ్రామాలకు వెళ్లే రహదారులు మూలమలుపులతో ప్రమాదకరంగా ఉన్నాయి. కనీసం సూచిక బోర్డులు లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండల పరిధిలోని వాల్యతండా - వట్టిఖమ్మంపహాడ్ మధ్య, మున్యానాయక్‌తండా-బీబీగూడెం గ్రామాల మధ్య, తిమ్మాపురం - బి.చందుపట్ల గ్రామాల మధ్య, మోదిన్‌పురం-ఖాసీంపేట గ్రామాల మధ్య మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. లక్ష్మణ్ నాయక్‌తండా-పులితండా మధ్య, బి.చందుపట్ల-భీమ్లాతండా మధ్య, మొగ్గయ్యగూడెం-చందుపట్ల మధ్య, పిల్లలజెగ్గుతండా-జయరాం గుడితండా మధ్య, పాశ్యాతండా-పాలిమేర సూర్యాతండా మధ్య, చివ్వెంల-పాండ్యానాయక్ తండా మధ్య, దురాజ్‌పల్లి-ఖాసీంపేట గ్రామాల మధ్య రహదారులపై మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి.

రోడ్లకు అడ్డుగా కంపచెట్లు..

ప్రమాదకరంగా ఉన్న మూలమలుపులకు తోడు రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదలతో రోడ్డు కనిపించడం లేదు. గ్రామాలకు సింగిల్ రోడ్డు ఉండటంతోపాటు కంపచెట్లు పెరగడం వల్ల వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూలమలుపుల వద్ద పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల ఆధ్వర్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అవేమీ కనిపించడంలేదు. అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్ల వెంబడి కంపచెట్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

మండలంలో వివిధ గ్రామాలకు వెళ్లే దారిలో మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. వీటి వల్ల ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. ప్రమాదకరంగా ఉన్న మలుపులను సరిచేయాలి. అప్పటివరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. రోడ్ల వెంబడి పెరిగిన కంపచెట్లను తొలగించాలి.

– లింగా నాయక్, జయరాం గుడితండా

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో డిస్కాన్ వేడుకలు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణ పరిధి గాంధీనగర్‌లోని కేపీఆర్ ఫంక్షన్ హాల్‌లో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వీ–104ఏ ఆధ్వర్యంలో మంగళవారం డిస్కాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా శివపార్వతులు, పద్మావతివేంకటేశ్వర స్వాములను వివిధ రూపాల్లో అద్భుతంగా అలంకరించారు. నృత్యకళాకారిణి గుడుగుంట్ల లక్ష్మీ విద్యాసాగర్ తన రెండు చేతులలో జ్యోతీ ప్రమిదలను తిప్పుతూ తరంగం ప్లేటులో క్లాసికల్ డ్యాన్స్ చేస్తూ అందరినీ అలరించింది. 55 సంవత్సరాల వయస్సులో ఆమె నిష్టతో, కఠిన సాధనతో కూడిన నృత్య నాటకాన్ని ప్రదర్శించడం ఆశ్చర్యానికి గురిచేసింది. కళాప్రదర్శన అనంతరం ఇరుకుల్ల రామకృష్ణ, వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్ చేతుల మీదుగా ఆమెను ఘనంగా సన్మానించారు.



నృత్యం చేస్తున్న లక్ష్మీవిద్యాసాగర్



వివిధ రూపాల్లో అలంకరించిన దేవతామూర్తుల విగ్రహాలతో లక్ష్మీవిద్యాసాగర్

ఎన్నికల హామీలను మరవడం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

భానుపురి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను మరచిపోవడం సరికాదని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని ప్రజాసంఘాల భవనంలో నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడీ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుపర్చాలన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. రోజూ వందలాది మంది కార్మికులు తాటిచెట్లపై నుంచి కిందపడి అంగవైకల్యంపొందడంతో పాటు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కల్లుగీత వృత్తిని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ కాటమయ్య సేఫ్టీ కిట్లు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఏలుగూరి గోవింద్, జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, అబ్బగాని భిక్షం, ఉయ్యాల నగేష్, జేరిపోతుల కృష్ణ, బట్టిపెల్లి నాగమల్లయ్య, మండవ సైదులు, అబ్బగాని కాశయ్య, దోనేటి పిచ్చయ్య, మట్టపల్లి సిద్ధయ్య, బెల్లంకొండ ఇస్తారి పాల్గొన్నారు.

క్రీడలకు రూ.10 లక్షలు కేటాయించాలి

- జీవీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్

చివ్వెంల : రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 3న నిర్వహించే వికలాంగుల క్రీడలకు ప్రతి జిల్లాకు ప్రభుత్వం రూ.10 లక్షలు కేటాయించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని గుంపుల గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రతి జిల్లాకు రూ.70 వేలు ప్రకటిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నగదును కూడా ఇవ్వకుండా రూ.50 వేలకు కుదించడం శోచనీయమన్నారు. వికలాంగులను చిన్న చూపు చూసే విధంగా ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే రూ.10 లక్షలు కేటాయించాలని, లేని యెడల ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, కొల్లూరి ఈదయ్యబాబు, కొండ సైదులు, మున్న మధు, మొండికత్తి సుప్రీమ్, లకావత్ శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గిద్దె రాజేష్

సీపీఎం మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగారం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1వ తేదీలలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎం నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. జిల్లా మహాసభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్నివర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్, దేవరకొండ యాదగిరి, కండే భిక్షం, స్వరూప, మొల్కపురి మహేందర్, మల్లయ్య, కండె పద్మ, రమేష్, నర్సయ్య, రాములు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బోధన.. ప్రతిభకు పదును

- పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటున్న విద్యార్థులు

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం డిజిటల్ బోధనకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ, కేజీబీవీ పాఠశాలల్లో సాంకేతిక పరిజ్ఞానంతో పాఠాలు చెప్పేందుకు భారీ స్క్రీన్ లాంటి టీవీలను ఏర్పాటు చేసింది. పెన్‌పహాడ్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు డిజిటల్ బోధన చేస్తున్నారు.

చిత్ర పటాలను చూపిస్తూ..

జీవ శాస్త్రానికి సంబంధించిన పాఠాలు చెప్పే క్రమంలో కొన్ని రకాల చిత్ర పటాలను చూపిస్తూ బోధిస్తున్నారు. మానవ జీర్ణక్రియ, గణితానికి సంబంధించి త్రికోణమితి సూత్రాలు, భౌతిక, రసాయన శాస్త్రాల ఫార్ములాలు, సాంఘిక శాస్త్రానికి సంబంధించి దేశ, ప్రపంచ పటాలను తెరపై చూపిస్తూ బోధిస్తున్నారు. దీంతో విద్యార్థులు పూర్తిస్థాయిలో సులభంగా పాఠాలను అర్థం చేసుకుంటున్నారు.



కేజీబీవీలో డిజిటల్ బోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు

సులభంగా అర్థమవుతోంది



డిజిటల్ తెరపై చెప్పిన పాఠాలు బాగా అర్థం అవుతున్నాయి. అర్థం కాకుంటే ఉపాధ్యాయులను అడిగి మళ్లీ వీక్షిస్తున్నాం. దీంతో పాఠ్యాంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతోంది. ఈ విధానం చాలా ఉపయోగకరంగా ఉంది. జీవ, భౌతికశాస్త్రాలకు సంబంధించిన పటాలను క్షుణ్ణంగా చూస్తూ, వింటూ, సులువుగా అర్థం చేసుకుంటున్నాం.

– మనీషా, పదో తరగతి

పూర్తిస్థాయిలో అవగాహన



డిజిటల్ బోధనపై విద్యార్థినులు ఆసక్తి చూపుతున్నారు. అర్థం కాని అంశాలను తరగతులు పూర్తయిన తరువాత మరోసారి డిజిటల్ బోర్డు ద్వారా బోధిస్తున్నాం. వివిధ సబ్జెక్టుల చిత్రపటాలను డిజిటల్ స్క్రీన్‌పై చూపుస్తూ.. బోధిస్తుండడంతో విద్యార్థినులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటున్నారు.

– ఆసియాబేగం, కేజీబీవీ ప్రిన్సిపాల్

కొనుగోలు కేంద్రం పరిశీలన

మద్దిరాల: రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మంగళవారం కుంటపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. దొడ్డు రకం ధాన్యంలో 17శాతం, సన్న రకం ధాన్యంలో 14శాతంలోపు తేమ ఉండేలా ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యంలో తేమ శాతం పరిశీలించి, ధాన్యం కాంటాలు వేయించారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, వెంకటేష్, శ్రీశైలం, లింగయ్య, వెంకన్న, సంధ్య పాల్గొన్నారు.



ధాన్యం కాంటా వేస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి



భానుపురి : ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తిరుమలగిరి: ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాలను సాధించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం తిరుమలగిరిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన మహిళ ఇందిరాగాంధీ అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, అంబేద్కర్, సుంకరి జనార్దన్, కౌన్సిలర్లు రేణుక, ప్రియలతారాము గౌడ్, సోమేష్, లక్ష్మయ్య, సుధాకర్, అబ్బాస్, తహసీల్దార్ హరిప్రసాద్, మధుసూదన్ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ త్యాగం మరువలేనిది

భానుపురి : దేశం కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న నాయక్, అబ్దుల్ రహీం, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడ్డి, సిరివెళ్ల శభరినాథ్, గండూరి రమేష్, నాగుల వాసు, రుద్రంగి రవి, గడ్డం వెంకన్న, అన్నమయ్య రాము, ఆలేటి మాణిక్యం, రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో..

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సూర్యాపేటలోని కేంద్ర శాఖ గ్రంథాలయంలో కొనసాగుతున్నాయి. మంగళవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గాదె వినోద్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.బాలమ్మ, ఇరిగి కోటేశ్వరి, ఎం.శ్రవణ్ కుమార్, శైలజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తీగల గిరిధర్‌రెడ్డి, భూరెడి సంజీవరెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, చురుకంటి చంద్రారెడ్డి, రాచకొండ అయోధ్య, ఎనిగతల సోమయ్య, ఎండీ ఫజురుల్లా, నకిరేకంటి శ్రీకాంత్, కేశవచారి పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యస్థాపనే ప్రభుత్వ లక్ష్యం

మద్దిరాల : ఇందిరమ్మ రాజ్యస్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, పాలబిందెల శ్రీనివాస్, దగ్గుల మల్లయ్య, వల్లపు రమేష్, కూజ ఎల్లేష్ పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలోని నాగారం ఎక్స్ రోడ్డులో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, బయ్యం వెంకన్న, మంగదుడ్ల దశరథ, పరశురాములు, ఈదుల రమేష్‌చంద్ర, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో..



మద్దిరాలలో..



నాగారంలో..

విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని వినతి

నాగారం : పేదలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) జిల్లా నాయకుడు డి.విజయరామరాజు అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనవరి 5వ తేదీ నుంచి విశారదన్ మహారాజ్ విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే ఐదు అంశాల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా 15వేల కిలోమీటర్ల మహాపాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్, కో కన్వీనర్ పేరాల పెద్దశ్రీనివాస్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



నాగారంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న డీఎస్పీ నాయకులు

భక్తుల తాగునీటి కోసం బోరు ఏర్పాటు

నాగారం : భక్తుల సౌకర్యార్థం మండల పరిధిలోని ఫణిగిరి రామాలయంలో గ్రామానికి చెందిన టీపీసీసీ ఎస్సీసెల్ జనరల్ సెక్రటరీ ఎర్ర యాదగిరి–సావిత్ర దంపతులు మంగళవారం రూ.50,000లతో బోరును వేయించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడారు. ఆలయానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు బోరు వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కురేశం సంతోష్ కుమార్, దేవాదాయ శాఖ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ డైరెక్టర్లు కల్లెట్లపల్లి సోమయ్య, శంకరయ్య, ఎర్ర నరేష్, పానుగంటి నరసింహారెడ్డి, కసిరెడ్డి రాంరెడ్డి, వేణుకుమార్, కల్లెట్లపల్లి వెంకన్న, విశాఖ వెంకట్‌రెడ్డి, జంపాల రవి, నరసింహాచారి, రవీందర్‌రెడ్డి, కల్లెట్లపల్లి రమేష్, బత్తుల కరుణాకర్, ఎర్ర అశోక్‌నంద, ఎర్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే వేగవంతం చేయాలి



బరాఖత్‌గూడెంలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈఓ శిరీష

- జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష

మునగాల : సమగ్ర కుటుంబ సర్వేను సిబ్బంది వేగవంతం చేయాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష కోరారు. మంగళవారం మండలంలోని బరాఖత్‌గూడెం, కృష్ణానగర్ గ్రామాల్లో కుటుంబ సర్వేను ఆమె పరిశీలించి మాట్లాడారు. అనంతరం బరాఖత్‌గూడెంలో పీఏసీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. కొనుగోళ్లను వేగవంతం చేసి ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఏపీఓ శైలజ, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, దేవరం శ్వేత, శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ దొంతిరెడ్డి సులోచన, నారగాని కృష్ణవేణి, ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న మాలల సింహగర్జన



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగారం : హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా కోకన్వీనర్ గంట యాకోబు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో మాల మహానాడు సింహగర్జన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెరుమాళ్ల జాన్‌వెస్లీ, శేఖర్, గంట సందీప్, గంట లక్ష్మణ్, మద్దెల ప్రభుదాస్, వంపు అమృతం, లక్ష్మయ్య, కృష్ణ, రాజు, కమలాకర్, ఎల్లయ్య, అనిల్, వెంకన్న, ప్రసాద్, నీరుడు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి సాయం

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామానికి చెందిన జీడి ప్రవీణ్ ఇటీవల మృతి చెందారు. 1999–2000 విద్యా సంవత్సరానికి చెందిన అతడి టెన్త్ బ్యాచ్ స్నేహితులు మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. మృతుడి భార్య జీడి సుష్మకు మంగళవారం రూ.51వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో దలువాయి రాకేష్, నిమ్మల నరేష్, బింగి లింగయ్య, బొల్లెద్దు వీరన్న, మారపాక శేఖర్, జీడి శ్రీను పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు